ఉంటూ అశోకవాటికలో ఉంటారు. అక్కడికి రావణుని వంశం రాలేదు. తినండి, త్రాగండి, మజాగా ఉండండి. కానీ మర్యాద రేఖలో ఉంటూ, బాబాతో పాటు జరుపుకోండి. అప్పుడు ఏ విషయం కష్టం అనిపించదు. ప్రతి విషయం మనోరంజనంగా అనుభవం అవుతుంది. అర్థమైందా ఏమి చేయాలో? సదా మనోరంజనం జరుపుకోండి. మంచిది. డబల్ విదేశీయులకి మనోరంజనం యొక్క విధి అర్థమైంది కదా! కష్టంగా అనిపించటం లేదు కదా! బాబాతో పాటు కూర్చోండి అప్పుడు ఏ కష్టం ఉండదు, ప్రతి ఘడియ మనోరంజనంగా అనిపిస్తుంది. ప్రతి సెకను స్వయం పట్ల మరియు సర్వుల పట్ల శుభాకాంక్షలు యొక్క మాటలు వస్తుంటాయి. అయితే వీడ్కోలు ఇచ్చి వెళ్ళాలి కదా! వెంట అయితే తీసుకు వెళ్ళరు కదా! సర్వ వంశానికి వీడ్కోలు ఇచ్చే శుభాకాంక్షలు ఇచ్చుకోండి. డబల్ విదేశీయులు అందరూ తయారే కదా! మంచిది! బాప్‌దాదా కూడా ఈవిధంగా సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేవారికి శుభాకాంక్షలు చెపుతున్నారు. వీడ్కోలు యొక్క పదమపదాల శుభాకాంక్షలు.

ఈవిధంగా సదా మన్మనాభవ అంటే సదా మనోరంజనం చేసుకునే వారికి, సదా ఒకే శివబాబాలో మొత్తం ప్రపంచాన్ని అనుభవం చేసుకునే వారికి, విశేషతలను చూసే విశేష ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంకల్పవేగం నిదానంగా ఉండటం ద్వారా లాభాలు....7-3-82

సర్వ గుణసాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అని ఒకే నామంలో ఉండే, ఏకీరస స్థితిలో స్థితులయ్యే స్మృతి స్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ప్రతీ పిల్లవాని మరజీవ జన్మ యొక్క శ్రేష్ఠ రేఖలను చూస్తున్నారు. ఈరోజుల్లో ప్రపంచంలో విశేషంగా హస్త రేఖలను చూసి ఆత్మ యొక్క భాగ్యాన్ని లేదా గుణాలను లేదా కర్తవ్యం యొక్క శ్రేష్టతను వర్ణన చేస్తారు. కానీ బాప్‌దాదా హస్తరేఖలను చూడటం లేదు. ప్రతీ ఒక్కరి ముఖం, నయనాలు, మస్తకం ద్వారా వారి యొక్క వేగాన్ని మరియు స్థితి యొక్క రేఖలను చూస్తున్నారు. మామూలుగా కూడా మానవులు ముఖం ద్వారా ఆత్మను పరిశీలించే ప్రయత్నం చేస్తున్నారు. వారు దేహాభిమానులు. కనుక స్థూల విషయాలను పరిశీలిస్తారు. బాప్‌దాదా మస్తకం ద్వారా స్మృతి స్వరూపాన్ని చూస్తున్నారు. నయనాల ద్వారా జ్వాలా రూపాన్ని చూస్తున్నారు. ముఖం యొక్క చిరునవ్వు ద్వారా అతీతం మరియు అతిప్రియం యొక్క కమలపుష్ప సమాన స్థితిని చూస్తున్నారు. ఎవరైతే సదా స్మృతి స్వరూపంగా ఉంటారో వారి యొక్క రేఖలు సదా మస్తకంలో సంకల్పాల యొక్క వేగం నిదానంగా ఉంటుంది. ఏ రకమైన భారము ఉండదు. ఒత్తిడి ఉండదు. ఒక నిమిషంలో ఒక్క సంకల్పం ద్వారా అనేక సంకల్పాలకు జన్మ ఇవ్వరు. శరీర రోగాన్ని నాడి ద్వారా పరిశీలిస్తారు కదా! అదేవిధంగా మస్తకం యొక్క రేఖల ద్వారా సంకల్ప వేగాన్ని పరిశీలించవచ్చు. సంకల్పాల వేగం తీవ్రంగా ఉంటే ఒకటి తర్వాత ఒకటి, ఒకటి తర్వాత ఒకటి అలా సంకల్పాలు నడుస్తూనే ఉంటే - అంటే సంకల్ప వేగం తీవ్రంగా ఉండటం కూడా భాగ్యం యొక్క శక్తిని వ్యర్థం చేసుకోవటం ఎలాగైతే నోటి ద్వారా చాలా గట్టిగా మరియు సదా మాట్లాడుతూ ఉంటే శారీరక శక్తి వ్యర్థం


Created by Universal Document Converter

అవుతుంది. కొందరు సదా మాట్లాడుతూనే ఉంటారు. ఎక్కువగా మాట్లాడుతారు. లేదా గట్టిగా మాట్లాడుతూ ఉంటే వారికి ఏమి చెప్తారు? నెమ్మదిగా మాట్లాడండి, తక్కువగా మాట్లాడండి అని చెప్తారు కదా! అదేవిధంగా సంకల్పాల వేగం ఆత్మికశక్తిని వ్యర్ధం చేస్తుంది. పిల్లలందరికీ అనుభవం ఉంది - వ్యర్ధ సంకల్పాలు నడుస్తున్నప్పుడు సంకల్పాల యొక్క వేగం ఎలా ఉంటుంది? మరియు జ్ఞాన మననం జరుగుతున్నప్పుడు ఎలా ఉంటుంది? **వ్యర్ధం - శక్తిని పోగొడుతుంది, మననం - శక్తిని పెంచుతుంది.** వ్యర్ధ సంకల్పాలు తీవ్ర వేగంగా ఉండటం వలన స్వయానికి స్వయం ఎప్పుడూ శక్తి స్వరూపంగా అనుభవం చేసుకోలేరు. శారీరక శక్తిపోతే - ఈరోజు నా తల అంతా చాలా ఖాళీగా ఉంది అని అంటారు కదా! అదేవిధంగా వ్యర్ధం కారణంగా ఆత్మ సర్వ ప్రాప్తులతో తనని ఖాళీగా అనుభవం చేసుకుంటుంది. శారీరక శక్తి కొరకు ఇంజక్షన్ చేస్తారు లేదా గ్లూకోజ్ ఎక్కిస్తారు. అదేవిధంగా ఆత్మికంగా బలహీనంగా ఉన్న ఆత్మ పురుషార్ధం యొక్క పాయింట్స్ స్మృతిలోకి తెచ్చుకుంటుంది - నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని, ఈరోజు మురళీలో బాప్‌దాదా ఏమేమి పాయింట్స్ చెప్పారు, వ్యర్ధ సంకల్పాలకి బ్రేక్ ఏమిటి? .... ఇలా బిందువు పెట్టడానికి ప్రయత్నిస్తుంది, అంటే ఇంజక్షన్ తీసుకున్నారు. పురుషార్ధం అనే ఇంజక్షన్ ద్వారా కొంచెం సమయం శక్తిశాలిగా అవుతారు లేదా స్మృతి యొక్క విశేష కార్యక్రమాల ద్వారా లేదా విశేష సంఘటన యొక్క సాంగత్యం ద్వారా గ్లూకోజ్ ఎక్కించుకుంటున్నారు. కానీ, సంకల్పాల వేగం తీవ్రంగా ఉండే అభ్యాసిగా అయిన కారణంగా ఆ కొద్ది సమయం శక్తి నిండటం ద్వారా కొంచెం సమయం తమని తాము శక్తివంతంగా అనుభవం చేసుకుంటారు. కానీ, తిరిగి బలహీనం అయిపోతారు. అందువలన బాప్‌దాదా మస్తకం యొక్క రేఖల ద్వారా ఫలితాన్ని చూస్తూ తిరిగి పిల్లలకి ఇదే శ్రీమతాన్ని స్మృతి ఇప్పిస్తున్నారు - సంకల్పాల వేగాన్ని అతి తీవ్రం చేసుకోకండి. నోటి మాటల గురించి చెప్తారు కదా - పది మాటలకు బదులు రెండు మాటలు మాట్లాడండి. ఆ రెండు మాటలు కూడా ఎంత సమర్ధంగా ఉండాలి, అంటే వంద మాటల వలె కార్యం చేయాలి. అదేవిధంగా సంకల్పాలలో కూడా ఏ సంకల్పాలు అవసరమో అవే నడవాలి. **సంకల్పం అనే బీజం సఫలత అనే ఫలంతో సంపన్నంగా ఉండాలి. ఫలం రాని ఖాళీ బీజాలు ఉండకూడదు. వ్యర్ధం ఉండకూడదు, సదా సమర్ధ సంకల్పాలు నడవాలి, అని దీనినే అంటారు.** సమర్ధ సంకల్పాల యొక్క సంఖ్య స్వతహాగానే తక్కువగా ఉంటుంది. కానీ, శక్తిశాలీగా ఉంటాయి. వ్యర్ధ సంకల్పాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది కానీ ప్రాప్తి ఏమీ ఉండదు. వ్యర్ధ సంకల్పాలు మట్టి అడవి వంటివి. ఇవి స్వతహాగానే ఒకటి నుండి అనేకం వచ్చేస్తాయి. ఒకదానికొకటి రాసుకుని అగ్నిని పుట్టిస్తాయి. ఆ అగ్నిలో అవే కాలిపోతాయి. అదేవిధంగా వ్యర్ధ సంకల్పాలు కూడా ఒకదానికొకటి రాసుకుని ఏదొక వికారం యొక్క అగ్నిని పుట్టిస్తాయి మరియు స్వయాన్ని అలజడి చేసేస్తాయి. అందువలన సంకల్పాల వేగాన్ని నిదానం చేసుకోండి.

ఈ మరజీవ జన్మ యొక్క ఖజానా అనండి లేదా విశేష శక్తి అనండి అదే - సంకల్పం. మరజీవగా అవ్వడానికి ఆధారం శుద్ధ సంకల్పం. నేను శరీరాన్ని కాదు - ఆత్మను! ఈ సంకల్పమే గుడ్డి గవ్వ నుండి వజ్రతుల్యంగా చేసింది. నేను కల్పపూర్వం బాబా పిల్లవాడిని, వారసుడిని, అధికారిని ..... ఈ సంకల్పమే మాస్టర్ సర్వశక్తివంతులుగా చేసింది. అందువలన ఇదే ఖజానా, ఇదే శక్తి. విశేష ఖజానాని ఎలాగైతే ఉపయోగిస్తారో అదేవిధంగా మీ సంకల్ప ఖజానాని లేదా


Created by Universal Document Converter

శక్తిని గుర్తించి కార్యంలో ఉపయోగించండి! అప్పుడే సర్వ సంకల్పాలు సిద్ధిస్తాయి మరియు సిద్ధి స్వరూపంగా అయిపోతారు. ఈ రోజు ఏ రేఖలు చూసారో అర్ధమైందా? తక్కువగా ఆలోచించండి అంటే సిద్ధి స్వరూప సంకల్పాలు చేయండి. ఇటువంటి రేఖ కల్గినవారు సదా నిశ్చింతా చక్రవర్తులుగా ఉంటారు. నోటితో సదా మహావాక్యాలనే మాట్లాడండి. మహావాక్యాలు లెక్క పెట్టే విధంగా ఉంటాయి. ఎలాగైతే మహాత్ములు లెక్క పెట్టగలిగే వారే ఉంటారు మరియు ఆత్మలు అనేకమంది ఉంటారు కానీ పరమాత్మ ఒక్కరే! సంకల్పం మరియు మాట రెండు ఖజానాలను వ్యర్ధంగా ఖర్చు చేయకండి. మహావీరులు లేదా మహారధీలు అంటే నోటి ద్వారా మహావాక్యాలు మాట్లాడేవారు. బుద్ధి ద్వారా సిద్ధిస్వరూప సంకల్పాలు చేసేవారు. మహావీరులకు, మహారధీలకు ఇదే గుర్తు. ఎటువంటి మహారధీగా అవ్వాలి అంటే ఎదురుగా ఎవరైనా వస్తే - ఈ మహాన్ ఆత్మలు నా గురించి శుభ సంకల్పం చేయాలి లేదా ఆశీర్వాదాల యొక్క రెండు మాటలు మాట్లాడాలి అని వారు అనుకోవాలి. ఆశీర్వాదాల యొక్క మాటలు తక్కువగా ఉంటాయి. మీరు మహారధీలు, మహావీర దేవాత్మలు, భక్తులకి పూజ్య ఆత్మలు. సదా సంకల్పం మరియు మాటతో ఆశీర్వాదాలు ఇవ్వండి. అమృతవాణి వచించండి. లౌకికవాణి కాదు. మంచిది!

ఈవిధంగా సదా మహా సంకల్పం ద్వారా స్వయాన్ని మరియు సర్వులను శీతలంగా చేసేవారికి, వాణీ ద్వారా సదా ఆశీర్వాదాల యొక్క మాటలు మాట్లాడేవారికి, శ్రేష్ఠ రేఖలు కల్గిన వారికి, సదా శ్రేష్ఠ ఆత్మలకు, మహాన్ ఆత్మలకు, దేవాత్మలకు, పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## అలౌకిక హోలీ జరుపుకునే పద్ధతి ..... 9-3-82

హోలీ సందర్భంగా అవ్యక్త బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు:-

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి తన యొక్క పవిత్ర హంసలను కలుసుకునేటందుకు వచ్చారు. ప్రతి ఒక్క పవిత్రహంస యొక్క బుద్ధిలో సదా జ్ఞానం యొక్క ముత్యాలు, మణులు, రత్నాలు నిండి ఉన్నాయి. ఈ విధమైన పవిత్రహంసలు బాప్‌దాదాకి మొత్తం కల్పంఅంతటిలో ఒకేసారి లభిస్తాయి. ఈవిధమైన పవిత్ర హంసలతో బాప్‌దాదా సంగమయుగం అంతా హోలీ జరుపుతూ ఉంటారు. ప్రపంచంలోని వారు సంవత్సరంలో ఒకటి, రెండు రోజులు హోలీ జరుపుకుంటారు కానీ జరుపుకోవటంతో పాటు పోగొట్టుకుంటారు కూడా! కానీ హోలీ హంసలైన మీరు జరుపుకుంటున్నారు మరియు సంపాదించుకుంటున్నారు కానీ, పోగొట్టుకోవటం లేదు. దూరంగా కూర్చున్న పిల్లలందరు కూడా బాప్‌దాదాతో హోలీ జరుపుకుంటున్నారు. బాప్‌దాదా దగ్గరికి దేశ, విదేశ పిల్లల శ్రేష్ఠ స్నేహం యొక్క సంకల్పం చేరుకుంటుంది. పిల్లలందరి నయనాలు మరియు మస్తకం యొక్క పిచికారీ ద్వారా ప్రేమ యొక్క ధార, అతి స్నేహం యొక్క సుగంధ పిచికారీ వస్తుంది. దానికి ఫలితంగా బాప్‌దాదా కూడా నయనాల పిచికారి ద్వారా అష్టశక్తులు అనే అష్ట రంగుల పిచికారీతో పిల్లలందరితో ఆడుకుంటున్నారు. స్థూలరంగుల ద్వారా, ఎరుపు రంగు ద్వారా ఆత్మిక రంగు ద్వారా, మీరు ప్రతి శక్తి యొక్క స్వరూపంగా అవుతున్నారు మరియు ప్రతీ గుణం యొక్క స్వరూపంగా అవుతున్నారు. దృష్టి ద్వారా రూపం పరివర్తన అవుతుంది.


Created by Universal Document Converter